www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024

5

అన్నమయ్య

జిల్లాలో పలువురు ఎస్‌ఐలు బదిలీ

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో పలువురు ఎస్‌ఐలు బదిలీ అయ్యారు. ఎస్‌పి కృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. సుండుపల్లి ఎస్‌ఐ బి.రామకృష్ణారెడ్డి అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు, కడప 1వ పట్టణ ఎస్‌ఐ జి.మధుసూధన్‌రెడ్డి సుండుపల్లి ఎస్‌ఐగా, సంబేపల్లి ఎస్‌ఐ ఎస్.ఎం.డి షరీఫ్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు, నిమ్మనపల్లి ఎస్‌ఐ పి రామకృష్ణ సంబేపల్లి ఎస్‌ఐగా, మదనపల్లి 2వ పట్టణ ఎస్‌ఐ సి.లోకేష్‌రెడ్డి తంబళ్లపల్లె ఎస్‌ఐగా, ములకలచెరువు ఎస్‌ఐ ఎస్.గాయత్రి అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ డిసిఆర్‌బి ఎస్‌ఐగా, రాజంపేట అర్బన్ ఎస్‌ఐ వి.లక్ష్మీప్రసాద్‌రెడ్డి రామాపురం ఎస్‌ఐగా, ముదివీడు ఎస్‌ఐ ఎస్.ముబీనా తాజ్ రాయచోటి అర్బన్ ఎస్‌ఐగా, అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న ఎస్‌ఐ పి.మల్లిఖార్జునరెడ్డి, ముదివీడు ఎస్‌ఐగా, రాయచోటి అర్బన్ ఎస్‌ఐ జె.నరసింహారెడ్డి అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్‌ఐగా, గాలివీడు ఎస్‌ఐ బి.వి.శివకుమార్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు బదిలీలు అయ్యారు.

'ఉపాధి'కి కోత

- ఆధార్‌తోనే పనులు
- ఆధార్ అనుసంధానం కూలీల కడుపు కొడుతుందా
- తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులు
- జిల్లాలో 4,10,361 మంది వేతనాదారులు
- ఆందోళనలో ఉపాధి కూలీలు

ప్రజాశక్తి - రాయచోటి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులకు ఆధార్ అనుసంధానించి వేతనాలు చెల్లించే విధానం ప్రారంభించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఉపాధి పనుల కుదింపునకు చర్యలు మొదలు పెట్టింది. గత ఏడాది జనవరి 30న ఆధార్ జాబ్ కార్డు అనుసంధానించడం తప్పనిసరి చేశారు. డిసెంబర్ 27 నాటికి జాబ్ కార్డులను, ఆధారాలను అనుసంధానం చేస్తూ చేస్తున్నట్లు తెలిసింది. ఆధార్ అనుసంధానంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్నమయ్య జిల్లాలో 4,10,361 వేతనాదారులలో ఇప్పటివరకు 4,09,708 మందికి ఆధార్ అనుసంధానం చేశారు. ఇంకా 653 వేతనాదారులకు ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉందని సంబంధితాధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వారి స్వగ్రామాల్లోనే నివాస స్థలం దగ్గరే పను లు కల్పించి వారికి జీవనోపాధి కల్పిస్తూ వంద రోజుల పని కల్పించాలి. ఉపాధి కూలీల కోసం పని వద్ద టెంటు, చల్లని మజ్జిగ, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎక్కడా అలాంటివి ఉన్న పరిస్థితులు లేవు. కొందరు అక్రమార్కులు ఇదే అదునుగా మస్టర్లలో పేర్లు రాసి పనికి రాకుండా వారి పేర్లతో అక్రమంగా డబ్బులు సంపాదించి బాగా డబ్బులు వెనకేసుకొచ్చారు. ఉన్నతా ధికారులు ఎవరైనా తనిఖీలు వచ్చినప్పుడు ఉపాధి హామీ ఆడిట్ కార్యక్రమాల్లో తనిఖీ బృందం ఆయా గ్రామాల్లో పర్యటించి ఎక్కడ పనులు జరిగాయి, ఎంత కొలతల్లో పనులు జరిగాయి, ఎంతమంది కార్మికులు పాల్గొన్నారు, అక్కడ పనులు జరగనివి తప్పుడు మస్టర్ల విషయాలను గమనించి సోషల్ ఆడిట్ బృందం ఉన్నతాధికారులకు తెలియజేసి వివరిస్తారు. ఆయా గ్రామపంచాయతీలో జరిగిన పనుల అవకతవకలపై బహిరంగ సభ ద్వారా తూతూ మంత్రంగా రికవరీ చేస్తున్నారు. ఇటీవల కాలంలో రాజకీయ నాయకుల ఒత్తిడితో వచ్చిన వారిని నోరు తెరవనీయకుండా అన్ని సవ్యంగా జరిగాయి అంటూ

లెక్కలు చూపించేలా వారిని నయానో భయాన్నో చెప్పించి సోషల్ ఆడిట్‌ను మామా అనిపించేవారు. ఇదంతా గమనించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ చట్టం సజావుగా జరగాలంటే తప్పులు జరగకుండా ఉండేందుకు నిజమైన కూలీలకు లబ్ధి చేకూర్చేలా ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి అంటూ జిఒ జారీ చేసింది. గతంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో అకౌంట్, బ్యాంక్‌లో అకౌంట్, ఇప్పుడు ఆధార్ అనుసంధానం అని ఇలా రకరకాల పేర్ల చెప్పి ఉపాధి కూలీలను ఇబ్బందులు గురిచేస్తున్నారనే విమర్శ నెలకొంది.

బిల్లులు వెంటనే చెల్లించాలి

ఉపాధి పనికి వెళ్లిన కూలీలకు నెలలోపే బిల్లులు చెల్లించాలి. కూలీలకు పని ముట్లు ఉచితంగా ఇవ్వాలి. ఉదయం, సాయంత్రం రెండు పుటలా పని కల్పించాలి. కూలీలు కూడా పెంచాలి.

- పామయ్య, ఉపాధి కూలీ, పిఎన్ కాలవ, సుండుపల్లి.

'ఉపాధి'ని నిర్వీర్యం చేసేందుకే అనుసంధానం

కేంద్ర ప్రభుత్వం మోస పూర్తి పద్ధతిని తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కూలీలు ఆధార్‌కార్డు అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కూలీలకు అన్యాయం జరుగుతుంది. మోడీ ప్రభుత్వం ఉపాధి పని దినాలు 200 రోజులు పెంచాలి. రోజుకు రూ.600 కూలి ఇవ్వాలి. ఉపాధి పనిముట్లు ఇవ్వాలి. పని ప్రదేశంలో తాగునీరుతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలి.

- సిరిపురి రామచంద్ర, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, రాయచోటి.

ఆధార్ అనుసంధానం తప్పనసరి

ఉపాధి కూలీలందరూ ఆధార అనుసంధానం తప్పని సరిగా చేసుకోవాలి. దీనివల్ల అక్రమాలు జరగకుండా పనిచేసిన కూలీలకు నేరుగా వారి అకౌంట్లో డబ్బులు పడుతాయి. ఉపాధి హామీ కూలీలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- ఎం.సి.మద్దిలేటి, డ్వామా పీడీ, రాయచోటి.

చేతులకు సంకెళ్లతో అంగన్వాడీల నిరసన

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చేతులకు సంకెళ్లు వేసుకుని, ఒంటి కాలిపై నిల్చుని, ప్రభుత్వ బెదిరింపు జిఒ ప్రతులను దహనం చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

- మోకాళ్లపై నిల్చుని ఆందోళన
- ప్రభుత్వ బెదిరింపు జిఒ ప్రతులు దహనం
- 24వ రోజూ కొనసాగిన సమ్మె

బి.కొత్తకోట : చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మరాజు భాగ్యలక్ష్మి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎస్.మస్రూన్ బీ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా గురువారం రాయచోటిలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ చిత్రపటం దగ్గర మోకాళ్ల మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె 24వ రోజయినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఆందోళనలకు రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు, లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు సిద్దమ్మ, విజయ, అరుణ ఖాజాబి, సుమలత, అరుణ, విజయమ్మ, రామంజులమ్మ, ప్రవీణ, సబీనా, రమీజా, ఇందిరమ్మ, పద్మజ, శంకరమ్మ, మంజుల, భూదేవి, సురేఖ పాల్గొన్నారు. **మదనపల్లి :** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రభుత్వ జిఒ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, హరింద్రనాథ్ శర్మ, నాయకులు మధురవాణి, రాజేశ్వరి మాట్లాడుతూ 24 రోజులుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గౌరి, కరుణ, స్వారూపా, భూకైలేశ్వరి, అమ్మాజీ, విజయ, అఖిరున్నిసా, బాగ్యా, గీతా సుజాని, శ్రీవాణి, ఈశ్వరి, అంగన్వాడీలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు** :అంగన్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు పి.జాన ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్, సిఐటియు అనుబంధం, జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మీ, ప్రాజెక్టు, గౌరవ అధ్యక్షులు, వనజ కుమారి, అధ్యక్షులు, శ్రీరమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, మండల కార్యదర్శి జి.పద్మావతి, వెన్నెల, దుర్గ, శిరీష, లీలావతి, జయకుమారి, సుజాత, మునీంద్ర, ఈశ్వరమ్మ, కుమారి, నాగరాణి, వాణి, స్వర్ణలత, గీత, సురేఖ, కళ, రెడ్డమ్మ, రోజా, చెంచులక్ష్మి, బేబీ, సునీత, నాయకులు సరోజ నిర్మల నాగమణి పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట తమ న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని అంగన్వాడీలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. అంగన్వాడీలకు ప్రభుత్వ ఉత్తర్వుల కాపీని దహనం చేశారు. కార్యక్రమంలో బి.కొత్తకోట ఐసిడిఎస్ కార్యాలయ పరిధిలోని అంగన్వాడీలు,హెల్పర్లు పాల్గొన్నారు. **ములకలచెరువు :** అంగనవాడీల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవచూపాలని ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయ చంద్రారెడ్డి అన్నారు. తంబళ్లపల్లె-మదనపల్లి ప్రధాన రహదారిలో తమ సమస్యల పరిష్కారానికి రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలకు ఆయన సంఘీభావం తెలిపి వారికి మద్దతుగా బైఠాయించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి గిరిధర్‌రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మస్తాన్‌రెడ్డి, రంగారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, భాస్కర్, ఫజ్జులల్లా, జనసేన నాయకుడు నరేందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి:** లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమంలో ప్రభుత్వం జారీ చేసిన నోటీసులు దహనం చేసి అంగన్వాడీలు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు సుకుమారి, కార్యదర్శి ఓబులమ్మ, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె : జిఒ ప్రతులు దహనం చేస్తున్న అంగన్వాడీలు

రాయచోటి : మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

పకడ్బందీగా రెండో విడత ఆరోగ్య సురక్ష : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ గిరీష అధికారులకు సూచించారు. గురువారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష, ఐసిడిఎస్, రీ సర్వే మూడవ దశ, తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్ నుంచి కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, పాల్గొన్నారు. విసి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 2 నుంచి జరుగుతున్న రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి ఆ వివరాలు స్థానిక వైద్య సిబ్బందికి అందజేయాలన్నారు.ప్రజలు వైద్య శిబిరాలకు హాజర య్యేందుకు వీలుగా ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పేషెంట్లకు సహకరించాలన్నారు. రోగులకు ఎవరికైనా పెద్ద చికిత్సలు అవసరమైతే ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెట్వర్క్, ఏరియా ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. సంబంధిత వైద్య పరీక్షలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తే ఆ పేషెంట్ ను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహించే రెండో విడత జగనన్న సురక్ష క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొనేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. వైద్య శిబిరాల్లో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు 162 రకాల మందులు, 18 రకాల శస్త్రచికిత్సల కిట్లు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు తదితరాలను అందుబాటులో వుంచుకోవాలన్నారు.ప్రతి ఒక్కరికీ కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి వైద్య సిబ్బంది ఇంటింటి క్యాంపెయిన్ వెళ్ళినప్పుడు ప్రజలు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకున్నారా లేదా అనేది ఖచ్చితంగా వంద శాతం వెరిఫై చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా ఏఎన్ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల ప్రత్యేక అధికారులు ఆస్పత్రులకు వస్తున్న పేషంట్ల రెఫరెల్స్ ను పరిశీలించాలన్నారు.ఆరోగ్య సురక్ష క్యాంపులలో కంటికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి కంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. కంటి జబ్బులను ఎక్కువగా జిజిహెచ్‌కు రెఫర్ చేయకుండా సంబంధిత ఏరియా ఆసుపత్రిలో క్యాటరాక్ ఆపరేషన్ లు నిర్వహించేలా చూడాలన్నారు. డ్రగ్స్ కౌంటర్లో ఫార్మాసిస్టు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలన్నారు.క్యాంపులు నిర్వహించిన అనంతరం ప్రతిరోజు ఫీడ్బ్యాక్ అందించాలని, క్యాంపులో ఏమైనా సమస్యలు వచ్చాయా, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనేది ప్రోగ్రాం ఆఫీసర్లు తెలియజేయాలన్నారు.ఓపి డేటా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వంద శాతం ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఆపరేటర్లు ప్రతిరోజు ఓపి ఎంత వచ్చింది, ఎంత ఆన్లైన్లో ఎంట్రీ చేశారు జాగ్రత్తగా చూడాలన్నారు. జిల్లాలోని రేషన్ షాపులకు వచ్చిన పౌష్టి కాహారం కిట్లను వెంటనే ప్రతి అంగన్వాడీ కేంద్రానికి చేరేటట్లు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు.రీ సర్వే పూర్తయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ 100 శాతం పూర్తి కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కొండయ్య, డాక్టర్లు, వ్యవసాయశాఖ జెడి చంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేసే వరకూ సమ్మె కొనసాగిస్తాం

- 10వ రోజూ కొనసాగిన సమ్మె

నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.చెన్నయ్య, సి.రాంబాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం 10వ రోజు రాయచోటిలో మున్సిపల్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా ఒక సంవత్సరం ఓపిక పట్టండి ప్రభుత్వం వచ్చిన 6 నెలల లోపే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని చెప్పిన మాటను గాలికి వదిలేసారని మండి పడ్డారు. కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జిఒఆర్‌టి నెంబర్ 30 ప్రకారం పంపు ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వర్కర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ కార్మికులకు వేతనాలు పెంచుతామని గత నాలుగేళ్లుగా హామీలతోనే సరిపెడుతున్నారని విమర్శించారు. గత 15 ఏళ్లుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం దగా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుకి నోచుకోవడం లేదన్నారు. ఈ సమ్మెతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు అగ్గి రాముడు, సిద్దయ్య, శిద్దముల్లు, రవికుమార్, వై.వెంకటరమణ, మంగమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

కలెక్టర్ గిరీషకు ఒడిఒపి అవార్డు అందజేస్తున్న శ్రీనివాసులరెడ్డి

కలెక్టర్‌కు ఒడిఒపి ప్రతిష్టాత్మక అవార్డు

ప్రజాశక్తి రాయచోటి

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారు వన్ డిస్ట్రిక్ వన్ ప్రోడక్ట్ పథకంలో భాగంగా కలెక్టర్ గిరీషకు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. జిల్లాకు ఒడిఒపి అవార్డును కలెక్టర్ గిరీష తరపున జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి పి.శ్రీనివాసరెడ్డి న్యూఢిల్లీ ప్రగతి మైదానం భారత్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియుష్ గోయల్, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జయశంకర్, చేతుల మీదుగా ఈ నెల 3వ తేదీన అందుకొని గురువారం కలెక్టరేట్లోని మినీ విసి హాల్‌లో కలెక్టర్‌కు అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒక్కో జిల్లా నుంచి ఒక ఉత్పత్తిని గుర్తించి ఆ ఉత్పత్తి యొక్క విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసేందుకు, సదరు ఉత్పత్తిని ప్రోత్సహించుటకు ఒడిఒపి అవార్డు ఇచ్చారన్నారు. ఈ పథకం కింద జిల్లా నుండి మదనపల్లి చేనేత పట్టు చీరలను అందరి సహకారంతో ఒడిఒపి ఉత్పత్తిగా గుర్తించడమైనదినీ తెలిపారు. ఒడి ఒపి ఉత్పత్తి అయినటువంటి మదనపల్లి పట్టుచీరలు ఉత్పత్తి నైపుణ్యతను, కళాకారులను ప్రోత్సహించుటకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు, జిల్లా యంత్రాంగం అమలుపరిచిన పథకాలు, వాటివల్ల కలిగిన అభివృద్ధి, మొదలైన వాటిని ఆధారం చేసుకుని అవార్డులను ప్రదానం చేయుటకు గత జులై నెలలో కేంద్ర ప్రభుత్వం యొక్క వాణిజ్య శాఖ మంత్రిత్వ శాఖ నుండి నామినేషన్లు ఆహ్వానించడమైనదన్నారు. జిల్లాకు అవార్డు దక్కడం వలన చేనేత ఉత్పత్తి అయినటువంటి మదనపల్లి పట్టుచీరల యొక్క ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. ఉత్పత్తికి మార్కెటింగ్ ప్రోత్సహించుటలో చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, చేనేత జోలి శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ రేపటికి వాయిదా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వైఎస్ఆర్ పెన్షన్ పెంపు వారోత్సవాల కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఎంపిడిఒ శేషగిరిరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ పింఛన్ పెంపు వారోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల శనివారంకు మార్చినట్లు తెలిపారు. శనివారం ఉదయం నిమ్మనపల్లి సచివాలయం వద్ద వైఎస్ఆర్ పెన్షన్ పెంపు కార్యక్రమం ద్వారా మూడు వేల రూపాయలకు పెంచిన పింఛన్లనుఎమ్మెల్యే నవాజ్‌బాషా పింఛన్ దారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున పింఛనుదారులు ఈ మార్పును గమనించి శనివారం ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

ఏడుగురు అంతర్రాష్ట దొంగలు అరెస్టు

- రూ. 21.87 లక్షలు విలువైన బంగారు, వెండి నగలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్‌పి కృష్ణారావు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పగలు, రాత్రి అనే తేడా లేకుండా తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న తమిళ రాష్ట్రానికి చెందిన ఏడుగురు దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్‌పి కృష్ణారావు అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 23వ తేదీన గుర్రంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిమి కండ్రిగ పంచాయతీ ప్యారంపల్లిలో ఓ ఇంటిలో దొంగతనం జరగడంతో ఇంటి యజమానిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. అదే రోజు పెద్దమండెంలో మూడు చోట్ల, తంబళ్లపల్లి, లక్కిరెడ్డిపల్లిలలో దొంగతనాలు జరగడంతో రాయచోటి డిఎస్‌పి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో వాల్మీకిపురం సిఐ సురేష్ కుమార్, గుర్రంకొండ ఎస్‌ఐ దిలీప్ కుమార్ వెంటనే రెండు టీంలుగా ఏర్పడి రాయచోటి పరిసర ప్రాంతాలలో సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలించారు. వాటి ఆధారంగా అనుమానిత దొంగల ఫొటోలు సేకరించి రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక, తమిళనాడులో దొంగతనాలు చేసే వారిని గుర్తించి తద్వారా ఏడుగురు తమిళనాడు రాష్ట్రానికి చెందిన నిందితుల్ని అదుపులో తీసుకున్నామని పేర్కొన్నారు. వారి పై గతంలో తమిళనాడు రాష్ట్రంలో కేసులు ఉన్నాయని వారి నుండి 440 గ్రాముల బంగారం, 417 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. వాటి విలువ రూ.21,87,500 ఉంటుందన్నారు. కారు, రెండు పల్సర్ బైకులు 6 సెల్ ఫోన్ లను సీజ్ చేశామని అన్నారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. వాల్మీకిపురం సిఐ సురేష్ కుమార్, గుర్రంకొండ ఎస్‌ఐ దిలీప్ కుమార్, ఎఎస్‌ఐ మోసెస్, హెడ్‌కానిస్టేబుల్ జగదీష్, హోంగార్డు రాఘవ, టెక్నికల్ టీం హెడ్‌కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ రాఘవరెడ్డి, వాల్మీకిపురం పోలీసుస్టేషన్ కానిస్టేబుళ్ళ సతీష్, అబ్దుల్లాలను ఎస్‌పి అభినందించి రివార్డును ప్రదానం చేశారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి కృష్ణారావు

ప్రజలను వంచించడం 'మేడా'కు తగదు

- మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ద్వంద్వ అర్థాలతో మాట్లాడి ప్రజలను వంచించడం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డికి తగదని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు అన్నారు. గురువారం బత్యాల భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ఒంటిమిట్ట సమావేశంలో ఎమ్మెల్యే మేడా మాట్లాడుతూ వైసిపి తులసివనం కాదని, నాలుగున్నర సంవత్సరాల తర్వాత తెలుసుకుని నిధులు లేని కారణంగా రాజంపేటను అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయామని, తనను క్షమించాలని, వచ్చే ఎన్నికలలో రాజంపేట నుంచి మంచి అభ్యర్థిని ఎన్నుకొని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేసి సరియైన ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలని మేడా చేసిన వ్యాఖ్యలపై బత్యాల స్పందిస్తూ వైసిపి తులసివనం కాదన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే మేడా నియోజకవర్గ ప్రజలకు మంచి సందేశం ఇచ్చారని, అయితే అదే నోటితో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని ఎన్నుకోవాలో, ముఖ్యమంత్రిగా ఎవరిని ఎన్నుకోవాలో బహిరంగంగా చెబితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ద్వంద్వ అర్థాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించడం భావ్యం కాదన్నారు. రాజంపేటకు జిల్లా కేంద్రంతో పాటు వైద్య కళాశాల కూడా తరలిపోవడంపై ఆనాడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలతో కలిసి ఉద్యమం చేసి ఉంటే రాజంపేట ప్రజలతోపాటు తాను కూడా సన్మానించి ఆదరించేవారమని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు టికెట్టు ఇవ్వడం లేదని తెలిసి మేడా పార్టీ మారే ఉద్దేశంతో తేనె పూసిన మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రఘురామయ్య

ప్రతి విద్యార్థి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-వీరబల్లి

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎంపిడిఒ మల్లీశ్వరి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో మొదటిరోజు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ సేవా దృక్పథాన్ని అలవర్చు కోవాలని దత్తత గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు , అంటువ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ జి.రఘురామయ్య మాట్లాడుతూ విద్యార్థులలో సమాజ సేవ అలవర్చుకోవడం వల్ల పిల్లలలో ప్రతిభా సామర్థ్యాలు పెరుగురతాయని అన్నారు. ప్రజల మధ్య ఉండే తారతమ్యాలు అసమానతలు సమస్యలు అవగాహనకు వస్తారని , జీవితంలో మంచి పౌరుడిగా సమస్యలకు పరిష్కారం కనుగొనే విధంగా అవకాశం లభిస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ ఎన్ శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో వాలంటరీగా నమోదు కావడం వల్ల సమాజంలో విపత్కర పరిస్థితులు వరదలు, తుపాన్‌లు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సహ యక చర్యల్లో పాల్గొని బాధితులకు భరోసానిచ్చి సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు ధర్మారెడ్డి, అధ్యాపకులు భాస్కర్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ సత్యనారాయణ

మహిళలు లక్షాధికారులు కావాలి : పీడీ

ప్రజాశక్తి-రామాపురం

స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం స్వయం సహాయక సంఘాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పొదుపు సంఘాలలో ఉండే మహిళలకు జీవనోపాధి పెంపొందించుకునేందుకు వారిని లక్ష అధికారులు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం వారికి కావాల్సిన ఉపాధి ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. సంఘంలో ఉండే మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. మహిళలు తమకు వచ్చే రాబడితో జీవనోపాధిని పెంచుకోవాల్సి ఉంటుందని ఒక్కొక్క మహిళా ప్రతినెలకు పదివేల రూపాయలు పెంపొందించుకోవాలని తెలిపారు. వెలుగు సిబ్బంది డ్వాక్రా సంఘాల సభ్యులకు జీవనోపాధి మెరుగు పరిచేందుకు మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు అధికారులు గంగార్జున, ధర్మరాజు, ఖాదర్ వల్లి, దేవసేన, శ్రీనివాస్ పాల్గొన్నారు. **కలికిరి:** మహిళలను లక్షాధికారులు చేయడమే సర్ఫ్ ముఖ్య ఉద్దేశం అని ఏరియా కో-ఆర్డినేటర్ రూతు తెలిపారు. మండల సమాఖ్య కార్యాలయం నందు లక్షపతి దీదీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏరియా కో-ఆర్డినేటర్ రూతు ఆధ్వర్యంలో టిఒటి గా ఎపిఎం వెంకటరమణ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్షురాలు గీత, సెక్రటరీ గంగాదేవి, సిసిలు ప్రభాకర్, బాబాసాహెబ్, చంద్రకళ, ఆంజనేయులు, ఏకాంబరం మండల సమాఖ్య అకౌంటెంట్ అనిత, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

నేడు బి.కొత్తకోటలో 'పింఛన్ కానుక'

బి.కొత్తకోట : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వైఎస్ఆర్ పింఛన్ కానుక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్అహ్మద్, నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్, ఎంపిడిఓ శంకరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఇందులో భాగంగా బి.కొత్తకోట నగర పంచాయతీ ప్రజలు, లబ్దిదారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'ఆన్‌డ్యూటీ' సౌకర్యం హర్షణీయం

రాజంపేట అర్బన్ : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆన్‌డ్యూటీ సౌకర్యాన్ని కల్పించడం పట్ల రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర బాధ్యులు, తెలుగుభాష సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర మేవ జయతే నినాదంతో ఆంధ్ర సారస్వత పరిషత్తు, చైతన్య విద్యాసంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహాసభలకు దేశ, విదేశాల నుంచి ఎందరో ప్రముఖులు హాజరవుతున్నారని అన్నారు. మహాసభలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఆన్‌డ్యూటీ సౌకర్యాన్ని కల్పించాలని ఆర్‌యుపిపి చేసిన ప్రాతినిధ్యానికి ప్రభుత్వం అంగీకరించి ఒ.డి. సౌకర్యాన్ని కల్పించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఈ మహాసభలకు విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడామల్లికార్జునరెడ్డి

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల సమూహం వద్ద నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ రైతు భరోసా కేంద్రాన్ని ఎంపిపి మేడా విజయ్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడా వెంకట మల్లి కార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ రైతుల పక్షపాతి, రైతు సంక్షేమమే ఆయన ధ్యేమన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సోమిశెట్టి సునీత, సర్పంచ్ ప్రతినిధి మోడపోతుల రాము, మండల పార్టీ అధ్యక్షులు అన్నం నాగేంద్ర, జడ్‌పిటిసి ప్రతినిధి గడికోట సుబ్బారెడ్డి, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఉప సర్పంచ్ ఇబ్బు, జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, కాంట్రాక్టర్ అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు దారిపోయినది

బొబన్నగారి వెంకటాద్రి తండ్రి బొబన్నగారి ముత్యాలు, డి.నెం.2-40, తాటిగుంటపల్లి, మూరేవాండ్లపల్లి పోస్టు, వాల్మీకిపురం (మం), అన్నమయ్య జిల్లా, ఎ.పి. నాకు సంబంధించిన పాస్‌పోర్టు నెం.V7035720, 20-12-2023వ తేదీన నేను తాటిగుంటపల్లి నుండి వాల్మీకిపురంకి బస్సులో వెళ్లుచున్నప్పుడు పొరపాటున దారిపోయినది. ఎవ్వరికైనాదొరికిన యెడల పై అడ్రస్సుకు తెలిపినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

బొబన్నగారి వెంకటాద్రి
95536 85769

మాట నిలుపుకున్న సిఎం జగన్ :'మేడా'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను రూ.3వేలకు పెంచి మాటనిలుపుకున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెంచిన పింఛన్‌ను జిల్లా జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవ్వ, తాతలు, వికలాంగుల, వితంతు వుల సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా పింఛన్‌ను అందిస్తున్నారని అన్నారు. తాను చేపట్టినటువంటి ప్రతి అంశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వాలంటీర్లచే లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్‌ను అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా వివక్షత చూపకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ అధికారులు, వైసిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **పెనగలూరు :** దేశంలోనే అత్యధిక పింఛన్‌లను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జరిగిన పింఛన్ల పంపిణి కార్యక్రమంలో ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డితో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా కాకుండా అర్హతే ప్రమాణికంగా పింఛన్ల మంజూరు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి సుబ్బరాయుడు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు బిఎల్.నరసింహారెడ్డి, వెంగల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌రావు, ఎంపిడిఒ వరప్రసాద్, పింఛన్‌దారులు పాల్గొన్నారు. **కలకడ :** నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు ఎదురుగా పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, సచివాలయం కన్వీనర్ మోహన్‌రాజనాయుడు, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి,

రాజంపేట : పింఛన్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి

ములకలచెరువు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు రవికుమార్, ఆదిత్య, కుమార్‌రెడ్డి తహశీల్దార్ ప్రదీప్, ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, ఎపిఒ చెన్నకేశవులు, ఇఒపిఆర్ అండ్ ఇఒ లతీఫ్‌ఖాన్ సచివాలయ సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ములకలచెరువు :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లను అందించి వృద్ధుల కళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. మొలకలుచెరువు కెజిఎన్ కల్యాణ మండపంలో పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మోహన్‌రెడ్డి, ఎంపిపి సాయిలీల, మండల పార్టీ కన్వీనర్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల రజిని, సురేంద్ర, మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ రహమత్ వైస్ ఎంపిపి మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి:** స్థానిక మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొని 80 మంది లబ్దిదారులకు పింఛన్లను అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజా, లోకవర్ధన్, సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ రిజ్వానా, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,ఎంపిడిఒ గంగయ్యాయాదవ్, తహశీల్దార్ భాగ్యలత, జిల్లా ఎస్ఎస్ఎల్ కార్యదర్శి వి.హరి, మైనార్టీ యువ నేత వేంపల్లి బావాజీ, నాయకులు పాల్గొన్నారు. **నందలూరు:** వ్యవసాయ కార్యాలయ సభా భవనంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పెన్షన్ కానుక పెంపుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, మండల పార్టీ అధ్యక్షులు అన్నం నాగేంద్రమూర్తి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, ఎంపిటిసిలు సోమిశెట్టి సునీత, సుభాన్, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు కలీం, సర్పంచ్‌లు జంబు సూర్యనారాయణ, మైనుద్దీన్, నందలూరు భాస్కర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు గడికోట సుబ్బారెడ్డి, నరసయ్య, ఆర్ముగం విశ్వనాథ్ పాల్గొన్నారు. **పెద్దమండ్యం:** నూతనంగా మంజూరైన పింఛన్లను పెదిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి చేతులు మీదుగా అందించారు. మండలంలో నూతనంగా వివిధ రకాలైన 38 పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి పూర్ణ చంద్రిక, సింగల్ విండో చైర్మన్ సుధాహర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లీబిడ్డ సంరక్షణ మనందరి బాధ్యత

ప్రజాశక్తి -కలకడ

తల్లీబిడ్డ సంరక్షణ మనందరి బాధ్యత అని ఎర్రగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎంవి.కిషోర్‌కుమార్‌రెడ్డి జవహర్‌బాబులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మనం అందించే సేవలో మాతృ శిశు సంరక్షణ ప్రాముఖ్యమైనదని అన్నారు. గర్భిణులు, చిన్న పిల్లల సేవలలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆరోగ్య, ఆశ కార్యకర్తలకు సూచించారు. గత వారంలో హెచ్‌ఎంఐఎస్ వ్యాలిడేషన్ జిల్లా టీం కె.దొడ్డిపల్లిలో తనిఖీ చేయగా ఎంసిపి సర్వీసులు బాగున్నాయని చెప్పారని అన్నారు. ప్రతి నెలకు రెండు సచివాలయాలు హెచ్ఎంఎస్ వ్యాలిడేషన్ ఉంటుందని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఎల్‌సిడిసి సర్వే ఈనెల 12వ తేదీ వరకు సక్రంగా చేయాలని అన్నారు. కలికిరి సబ్ యూనిట్ అధికారి షేక్ ముజీబ్‌బాషా మాట్లాడుతూ విష జ్వరాలు ప్రబలకుండా ప్రతి ఇంటిని గృహ సందర్శన, జ్వరములు సర్వేని నిర్వహించాలని తెలిపారు. ఇంటి చుట్టూ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారం, రోలు, డబ్బాలు, పాత టైర్లు, చెడిపోయిన కూలర్లు తీసివేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య, హెల్త్ సూపర్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు. బి.రెడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలు ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజా విశ్వాసం కోల్పోయిన సిఎం జగన్ :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్‌తోనే వారి విశ్వాసాన్ని కోల్పోయారని రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. తన అధికారాన్ని నిలుపుకునేందుకు శాయాశక్తులా ప్రయత్నిస్తున్నప్పటికీ పార్టీ భవిష్యత్‌పై సొంత పార్టీ వర్గీయుల్లోనే సందిగ్ధంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 38 మంది వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని, వీరంతా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయం అనే భయంతో ఉన్నారన్నారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సిఎం జగన్ మోహంలో అధికారం కోల్పోతామన్న భయం పట్టుకుందని అన్నారు. ప్రజా వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఇప్పటికే రాజీనామాలు చేస్తున్నారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాభివృద్ధి పదేళ్లు వెనక్కి పోయిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారో వైపిపి నాయకులు తెలపాలని ప్రశ్నించారు. **మదనపల్లి :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి, అక్రమ పాలనతో ప్రజావిశ్వాసం కోల్పోయారని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. అధికారం కోసం తల్లి, చెల్లిని పక్కన పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎప్పుడైతే తల్లి, చెల్లెలను సైతం పక్కన పెట్టారో అప్పటి నుంచే ప్రజా విశ్వాసం కోల్పోయారని అన్నారు. తప్పుడు వాగ్దానాలు, అమలుకాని హామీలతో గద్దెనెక్కి ప్రజ లను మోసం చేశాడని విమర్శిం చారు. ప్రజా ద్రోహి జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయని వచ్చే ఎన్ని కల్లో ఓడించి ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో టిక్కెట్ల కేటాయింపులో సిట్టింగ్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సీనియర్ నాయకులకు అన్యాయం చేస్తు న్నారని తప్పుబట్టారు. వైసిపిలో వలసలు మొదలయ్యాయని దీంతో తెలుగుదేశం పార్టీకి జన బలం పెరుగుతున్నట్లు స్పష్టం చేశారు. వై నాట్ 175 అని గర్వంగా మాట్లాడిన జగన్‌కు ఓటమి భయం పుట్టుకుందన్నారు. టిడిపిలో చేరికలను చూసి వణుకుతున్నాడని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన విజయం సాధించి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాటకొండ మధుబాబు, ప్రతాప్, రాజన్న, రాంబాబు పాల్గొన్నారు.

రాజంపేట : మాట్లాడుతున్న జగన్మోహన్‌రాజు

రైతులకు అవగాహన కల్పిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

కంది పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతితో అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త డాక్టర్ ఎ.వీరయ్య పేర్కొన్నారు. మండలం పరిధిలోని దీన్నేపాడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ద్వారా జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా పొలంబడి కార్యక్రమంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వీరయ్య, లక్కిరెడ్డిపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు జయరాణిలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇరవై మంది రైతులను ఎన్నిక చేసి వారికి కందిలో ఎల్ఆర్జి 105 విత్తన రకముతో పాటు కీలక ఉపకరణాలను సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాలను, నిర్దిష్ట సమయంలో క్షేత్ర సందర్శనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఆర్జి 105 రకం విత్తనంఎండు తెగులును, వెర్రి తెగులు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందన్నారు. కంది పంటను అపరాలు, వేరుశెనగ చిరుధాన్య పంటలో అంతర పంటగా వేసుకోవడంతోపాటు విత్తనం నుండి పంట కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. కందిని ప్రధాన పంటగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని అలాగే అధిక దిగుబడులు పొందడానికి కొత్త రకాలను సాగు చేస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. కందిలో లోతు దుక్కులు చేసుకోవడం వలన లోపల ఉండే గట్టి పొరలు చేదించబడి నీరు భూమి లోపల ఇంకడం వలన పోషకాలను, తేమను పంటకు అందించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో స్వామి, చైతన్య, పవన్ కుమార్, బిటిఎం, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడు ఎస్ఐ బదిలీ

ప్రజాశక్తి-గాలివీడు

గాలివీడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బి.వెంకట శివకుమార్ బదిలీ అయ్యారు. గురువారం ఎస్‌పి కృష్ణారావు జిల్లా వ్యాప్తంగా ఎస్ఐల బదిలీలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా శివ కుమార్ జిల్లా హెడ్ క్వాటర్‌ను బదిలీ చేశారు. గాలివీడు పిఎస్‌లో ఒక సంవత్సరం రెండు నెలలు మాత్రమే ఆయన విధులు నిర్వహించారు.

బి.వి.శివకుమార్

కోటకొండలో 'సంకల్ప యాత్ర'

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలోని కోటకొండ సుగాలి తాండ పంచాయతీలలో గురువారం వికషిత్ భారత్ సంకల్పయాత్ర సాగింది. సర్పంచ్‌లు అరుణ, తులసమ్మ, ఎంపిటిసి కవితలు సంకల్పయాత్ర వాహనానికి స్వాగతం పలికారు. అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పథకాలకు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. లబ్ధిదారులకు గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్, ఎంపీడీవో సురేంద్రనాథ్, నాయకులు పద్మనాభ రెడ్డి ,తాళ్ల చంద్రశేఖర్ ,శంకర్ నాయక్, రెడ్డప్ప నాయక్ ,బిజెపి రాజేష్ రెడ్డి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పశువైద్యశాల

ప్రహరీకి నోచని పశువైద్యశాల

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రంలో పశువైద్యశాలకు ప్రహరీ లేకపోవడంతో మెయిన్ రోడ్డుపైనే రైతులు తమ మూగజీవాలను తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాహనాల ద్వారా వచ్చే శబ్దానికి పశువులు బెదురుతున్నాయని పశువుల కాపరులు చెబుతున్నారు. వైద్యశాలకు పశువులతో వచ్చి అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. మండలంలోని 17 గ్రామాలలో లక్ష పదివేలకు పైగా గొర్రెలు, మేకలు, ఆవులు, పశువులు ఉన్నాయని తెలిపారు. పశువులు వ్యాధుల బారినపుడు పశువైద్యశాలకు తీసుకొని వస్తే ఇక్కడ సౌకర్యాల లేమి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. పశువులకు, రైతులకు తాగేందుకు నీటి సౌకర్యం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పశువైద్యశాల ప్రహరీ నిర్మాణంతో పాటు తాగునీటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

బాధితురాలికి ఆక్సిజన్ మిషన్‌ను అందిస్తున్న వెంకటరెడ్డి

ఆక్సిజన్ మిషన్ వితరణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని గట్టు పంచాయతీలో ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి జె.గౌసియ అనే మహిళ తనకు అనారోగ్య రీత్యా ఆక్సిజన్ మిషన్ అవసరమని కోరింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రముఖ వ్యాపారవేత్త , వైసిపి నాయకులు చలిమామిడి వెంకటరెడ్డి తన సొంత నిధులతో రూ.40 వేలు విలువ చేసే మిషన్ ని స్వయంగా వచ్చి తన చేతుల మీదుగా వారికి అందించారు. కార్యక్రమంలో గట్టు సర్పంచ్ ఉమహేశ్వరి, లక్ష్మీనారాయణ, గట్టు మాజీ సర్పంచ్ మియా సాబ్, వైసిపి నాయకులు ఖాదర్ వలి, నియోజక వర్గ సోషియల్ మీడియా కో-కన్వీనర్ యస్ తన్వీర్, నరసింహులు(బలసరపెంట), ఆరిప్, మాలిక్, రామంజి, నాగరాజు, మియా సాబ్, దోరా కృష్ణమూర్తి, అశా వర్కర్ చిట్టెమ్మ పాల్గొన్నారు.

తీపి తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

షర్మిల చేరికతో కాంగ్రెస్‌కు మరింత బలం

ప్రజాశక్తి-మదనపల్లి

వై.ఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీకి మరింత బలం సమకూరుతుందని మదనపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రెడ్డిసాహెబ్ పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్‌పార్టీ కార్యాల యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కు ఒక మంచి రోజని, పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి తనయ వై.ఎస్. షర్మిల ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జు నఖర్గేల సమక్షంలో పార్టీ కండువా వేసుకొనిపార్టీ లో చేరడం శుభపరిణామం అన్నారు. అనం తరం నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని తమఆనందాన్ని పంచుకున్నారు. కార్య క్రమంలో నాయకులు వై.సురేంద్రరెడ్డి, మదనపల్లి టౌన్ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, మహ బూబ్ పీర్, షేక్అన్వర్, సమీర్, వై.రవి, పాలెటి, రమణ వెంకటరమణ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అక్రమ మద్యం స్వాధీనం

కలకడ : అక్రమ మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో సయ్యద్‌బాషా కిరాణాకొట్టు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. తమకు రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడులలో పదివేలు విలువ చేసే 37 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్య

కలికిరి : అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని పత్తేగడ పంచాయతీ, బాలయ్యకుంట వడ్డిపల్లికి చెందిన బి.అమరనాథ (37) వ్యవసాయం చేయడానికి గాను అక్కడక్కడ కొంత డబ్బులు అప్పు చేసి టమోటా పంట వేయగా అందులో పూర్తిగా నష్టం వచ్చినందున తాగుడుకు బానిసయ్యాడని అన్నారు. అప్పులు ఏ విధంగా తీర్చాలని మనస్తాపంతో బాధపడుతూ బుధవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వెళ్ళగా, అతని భార్య లావణ్య ఇలా తాగుతుంటే అప్పులు ఎలా తీరుస్తావని ప్రశ్నించడంతో ఇంటిలోకి వెళ్లి తలుపు వేసుకొని ఇంటి పైకప్పు ఇనుప కొక్కీకి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని చెప్పారు. ఎంతసేపటికీ భర్త తలుపు తీయకపోవడంతో భార్య, పిల్లలు, బంధువులు తలుపు గడి పగలగొట్టి లోపలి వెళ్లి వేలాడుతున్న అమరనాథను క్రిందకు దించి కలికిరి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించాని అన్నారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదుపై ఎస్.ఐ.రహీ ముల్లా ఆదేశాలపై ఎఎస్ఐ మధుసూదనాచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దాడి కేసులో నిందితులకు జైలు శిక్ష

ప్రజాశక్తి -బి.కొత్తకోట

దాడి కేసులో ఇద్దరు నిందితులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ మదనపల్లి ఎజెసిజె కోర్టు న్యాయమూర్తి అసిఫా సుల్తానా గురువారం తీర్పు వెలువరించారు. ఎపిపి ఉమాదేవి తెలిపిన మేరకు వివరాల మేరకు..కురబలకోట మండలం,చెన్నామరి మిట్టకు చెందిన బి.రెడ్డిశేఖర్‌రెడ్డి(35) బి.కొత్తకోట మండలం, గట్టు పంచాయతీ సీతివారిపల్లిలో నివాసమున్న మామ, భార్యపై 2021లో అదే గ్రామానికి చెందిన చిన్నరెడ్డప్ప సాయంతో రెడ్డిశేఖర్‌రెడ్డి దాడి చేసి ఆపై హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. ఈ ఘటనలో నిందితులను అప్పు విధుల్లో ఉన్న పోలీసులు రెడ్డిశేఖర్‌రెడ్డి, చిన్నరెడ్డెప్పలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారన్నారు. బెయిల్‌పై వచ్చిన ఇరువురి కేసును కోర్టు పూర్వాపరాలు విచారించిన పిదప మామపై దాడికి పాల్పడిన అల్లుడి రెడ్డిశేఖర్‌రెడ్డికి తొమ్మి నెలలు జైలుశిక్ష రూ.2500 జరిమానా, దాడికి సహకరించిన బి.కొత్తకోట మండలంలోని సీతివారిపల్లికి చెందిన చిన్నరెడ్డప్పకు ఎనిమిది నెలల జైలు శిక్ష, రూ.1500 అపరాధం విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని తెలిపారు.